క్లుప్తంగా

శ్రీ సోమేశ్వరుని సన్నిధిలో న్యాయమూర్తులు



న్యాయమూర్తి దంపతులకు స్వాగతం పలుకుతున్న అర్చకులు

కడప కల్చరల్: కడప నగరం దేవునికడపలోని శ్రీ సోమేశ్వరస్వామిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి, రామారావు దంపతులు దర్శించుకున్నారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం వారు ఆలయానికి విచ్చేశారు. ఆలయ ఈఓ ఎ.శ్రీధర్ ఆధ్వర్యంలో అర్చక బృందం వారికి ఘనంగా స్వాగతం పలికి ప్రదక్షిణలు చేయించారు. అనంతరం ఆలయంలో విశేష పూజలు నిర్వహింపజేసి ఆ ప్రాంగణంలో వేదమంత్రయుక్తంగా ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

అన్నదానం

కడప కోటిరెడ్డిసర్కిల్: పేదల ఆకలి తీర్చేందుకు తవవంతుగా తోడ్పాటు అందిస్తూ అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నగరానికి చెందిన శ్రీ సత్యా ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ భవనాశి సత్యనారాయణ తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం ట్రస్టు ఆధ్వర్యంలో కడప నగర పరిధిలోని రిమ్స్‌లో పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

చీరలు పంపిణీ



పేదలకు చీరలు పంపిణీ చేస్తున్న సురేష్‌బాబు, శశాంక్

కడప కల్చరల్: ప్రముఖ జ్యోతిష్య నిపుణులు ముద్దల సురేష్‌బాబు తనయుడు శశాంక్ జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం ఎన్జీఓ కాలనీలోని ఆయన స్వగృహంలో నూతన సంవత్సర, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. సురేష్ దంపతులు ఈ సందర్భంగా పేద మహిళలకు చీరలు, స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో మనోహర్, స్తోత్ర రాజ్, జాన్, సుజాత, నిర్మల, బుజ్జి, చిట్టి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై జాగ్రత్త వహించాలి



మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసులును సత్కరిస్తున్న రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు

కడప కోటిరెడ్డి సర్కిల్: రైల్వేశాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు విధి నిర్వహణలో భాగంగా నిరంతరం బిజీగా ఉంటారని, ఇటువంటి తరుణంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని రైల్వే డివిజనల్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాసులు తెలిపారు. బుధవారం నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కడప రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆరోగ్య విషయంగా ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించుకుంటూ ఉండాలని, ఏదైనా అనారోగ్య సమస్యలు తలెత్తిన సత్వరమే స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుబ్బయ్య, ఎం.రవికుమార్, అనిల్‌కుమార్, మల్లికార్జున, డేవిడ్, పెంచలయ్య, యశ్వంత్, మస్తాన్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

కడప కల్చరల్: కడప పెద్దదర్గా గురువులైన హజరత్ ఖ్వాజా సయ్యద్‌షా అమీన్‌పీర్ మాలిక్ జయంతి వేడుకలను మంగళ, బుధవారాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దాదాపు 250కి పైగా ఉలన్ దుప్పట్లను దర్గా ప్రతినిధులు విడివిడిగా ప్రత్యేక వాహనాల్లో వెళ్లి నైట్ షెల్టర్లు, అనాథ, వృద్ధుల, బాలల ఆశ్రమాల్లోనూ, రిమ్స్ ఆస్పత్రి, దేవాలయాలు, చర్చిలు,మసీదులు తదితర ప్రాంతాల వద్ద ఉన్న యాచకులకు అందజేశారు.

ఘనంగా బుడ్డా వెంగల్‌రెడ్డి జయంతి



బుడ్డా వెంగల్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఆర్‌సీడీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రారెడ్డి

పులివెందుల టౌన్ : పట్టణంలోని స్థానిక బీఎస్ఎన్ఎల్ కార్యాలయ సమీపంలో బుధవారం అపర దానకర్ణుడు బుడ్డా వెంగల్‌రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్డి క మ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు సురేంద్రారెడ్డి బుడ్డా వెంగల్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకముందు రాయలసీమలో కరువు సంభవించినప్పుడు తన ఆస్తినంతా వెచ్చించి ప్రజలను కాపాడిన మహానుభావుడు బుడ్డా వెంగళరెడ్డి అన్నారు. ఆ కాలంలోనే ఒక పూటకు 8 వేల మందికి తక్కువ కాకుండా తిండి పెట్టి ఆకలి తీర్చిన దాన కర్ణుడు అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప, మాజీ వైస్ చైర్మన్ సర్వోత్తమరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



కడప కార్పొరేషన్: మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషాను సన్మానిస్తున్న కార్పొరేటర్ షఫీ, దాసరి శివప్రసాద్ తదితరులు



కడప వైఎస్ఆర్ సర్కిల్: ఆర్‌సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి



కడప కార్పొరేషన్: వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు పి. రవీంద్రనాథ్‌రెడ్డిని సన్మానిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కడప కార్పొరేషన్: 2025 నూతన సంవత్సర వేడుకలు కడప నగరంలో ఘనంగా జరిగాయి. అర్ధ రాత్రి 12 గంటలకు ప్రజలు కేకులు కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దూరంగా ఉన్న బంధు మిత్రులకు మొబైల్ ఫోన్లలో వాట్సాప్ మెసేజీల ద్వారా శుభాకాంక్షలు చేరవేశారు. కడపలోని స్థానిక మాజీ ఉప ముఖ్యమంత్రి నివాసంలో 30వ డివిజన్ కార్పొరేటర్ షఫీ, పార్టీ ప్రధాన కార్యదర్శి దాసరి శివప్రసాద్‌ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషాకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనకు పూలమాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా అంజాద్ బాషా మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కొత్త సంవత్సరంలో సరికొత్త ఆశలు, ఆకాంక్షలతో ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పి. జయచంద్రారెడ్డి, పులి సునీల్, బంగారు నాగయ్య యాదవ్, శివ యాదవ్, రామ్మోహన్‌రెడ్డి, జమాల్‌వలీ, అజ్మతుల్లా, జి.శ్రీనివాసులరెడ్డి, సీహెచ్ వినోద్ కుమార్, షఫీవుల్లా, రఘు తదితరులు పాల్గొన్నారు.

- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డి నివాసంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆయనచే కేక్ కట్ చేయించి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని, సకాలంలో వర్షాలు కురవాలని, ప్రతి ఒక్కరూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు సంబటూరు ప్రసాద్‌రెడ్డి, దళిత ఫోరం జిల్లా చైర్మెన్ కిషోర్ బూసిపాటి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పాకా సురేష్, పి. జయచంద్రారెడ్డి, న్యాయవాది సుధాకర్ బాబ్జీ, మహిళా నేతలు సంధ్యారాణి, మల్లీశ్వరి, పద్మ తదితరులు మాజీ ఎమ్మెల్యే పి. రవీంద్రనాథ్‌రెడ్డికి శాలువాలు కప్పి, పూలమాలలు, పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. బేడ, బుడగ జంగం హక్కుల పోరాట సమితి నాయకులు, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పస్తం అంజి ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు పి. రవీంద్రనాథ్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషాను కలిసి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

యోగి వేమన విశ్వవిద్యాలయంలో..

వైవీయూ: యోగివేమన విశ్వవిద్యాలయంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ ఆచార్య కె. కృష్ణారెడ్డి, ఆచార్య పుత్తా పద్మ, ప్రధానాచార్యులు ఎస్. రఘునాథరెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ ఆంగ్ల నూతన సంవత్సరం అందరికీ విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. అకడమిక్‌గా, పరిశోధనలపరంగా విశ్వవిద్యాలయం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. సమష్టిగా విశ్వవిద్యాలయాన్ని ప్రగతిపథంలో నడిపించేందుకు శ్రమిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలు విభాగాల డీన్‌లు, పలు శాఖల అధిపతులు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

'సంకల్ప్'లో ..

కడప ఎడ్యుకేషన్: కడప నగరం హౌసింగ్‌బోర్డు కాలనీలోని వైఎస్ విజయమ్మ పార్కులో 'సంకల్ప్' క్లాసెస్ ఆధ్వర్యంలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేతుల మీదుగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. అనంతరం సంకల్ప్ డైరెక్టర్లు వంశీ కృష్ణ, రేణుక మాట్లాడుతూ విద్యార్థులు కొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాకారం చేసుకునేలా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అనంతరం పలువురు విజేతల సక్సెస్ గురించి విద్యార్థుల్లో ప్రేరణ కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అల్‌షిఫా అకాడమీలో...

కడప కార్పొరేషన్: కడప నగరంలోని అల్‌షిఫా ఎడ్యుకేషనల్ అకాడమీలో దేవిరెడ్డి ఆదిత్య యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల మధ్య నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు దేవిరెడ్డి ఆదిత్య ముఖ్య అతిథిగా హాజరై పిల్లల మధ్య కేక్ కట్ చేసి వారికి పండ్లు, బ్రెడ్లు, బిస్కట్లు అందజేశారు. కార్యక్రమంలో యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు సుబ్బరాయుడు, పండు, సమీర్, చందు, మురారి, మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్ మియ్యా పాల్గొన్నారు.



కడప వైఎస్ఆర్ సర్కిల్: పాత రిమ్స్ ఆటో స్టాండ్ వద్ద కేక్ కట్ చేస్తున్న ఏఐటీయూసీ నాయకులు

సీపీఐ కార్యాలయంలో..

కడప వైఎస్ఆర్ సర్కిల్: స్థానిక సీపీఐ కార్యాలయంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర కేక్ కట్ చేశారు. పార్టీ నాయకులు ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జి. వల రాజు, సీపీఐ నగర కార్యదర్శి ఎన్. వెంకట శివ, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్. నాగ సుబ్బారెడ్డి, ఎంవీ సుబ్బారెడ్డి, పి. చంద్రశేఖర్, ఎన్. విజయలక్ష్మి, జి. వేణుగోపాల్, కే.సిబాదుల్లా, గంగా సురేష్, జి. మద్దిలేటి, టి. మనోహర్ రెడ్డి, కే. మునయ్య, నాగేశ్వరరావు, మల్లికార్జున, భాగ్యలక్ష్మి, నరసింహారావు, నాగరాజు, లింగన్న, ఏఐఎస్ఎఫ్ శివశంకర్, తేజ, అరుణ్, చంద్ర, చంద్రశేఖర్ రెడ్డి, నాగిరెడ్డి, నాగేంద్ర, నాగార్జున, పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌సీపీ ఆధ్వర్యంలో..

ఆర్‌సీపీ రాష్ట్ర కార్యాలయంలో నగర కమిటీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసుకొని నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి, ఆరీయూ రాష్ట్ర కార్యదర్శి సిద్ధిరామయ్య, ఆర్‌సీపీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, తస్లీమ్, లక్ష్మీదేవి, రమేష్, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేష్, పుష్ప రాజు, రైతు నాయకులు ప్రతాపరెడ్డి, మునిరెడ్డి, విజయ్, రవి, మునీంద్ర, చాంద్ బేగం, కరిముస్ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో..

కడప నగరంలో పాత రిమ్స్ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో ఏపీ ఆటో డ్రైవర్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ అనుబంధం నగర సమితి ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. ఏఐటీయూసీ కడప జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్. నాగసుబ్బారెడ్డి , సీపీఐ కడప నగర కార్యదర్శి ఎన్. వెంకట శివ, ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి, ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉద్దె మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కార్యాలయంలో...

కడప ఎడ్యుకేషన్: కడపలోని ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం కార్యాలయంలో బుధవారం రాష్ట్ర అధ్యక్షులు లెక్కల జమాల్‌రెడ్డి, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఇలియాస్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి. రామాంజనేయ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పీవీ సుబ్బారెడ్డి, నాయకులు వెంకటరామిరెడ్డి, నారాయణరెడ్డి, దిలీప్ కుమార్ రామ్మోహన్ రెడ్డి, దిలీప్ కుమార్ లక్ష్మయ్య, బాలిరెడ్డిల ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పీఎస్‌టీయూ నాయకులు భాస్కర్ గుప్తా, చంద్రశేఖర్, పురుషోత్తం రెడ్డి, వెంకట్రామిరెడ్డి, వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి, రామలక్ష్మి రెడ్డి, రమణారెడ్డి, రవీంద్ర కుమార్, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వైవీయూ: కేక్ కట్ చేస్తున్న వీసీ, రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్ తదితరులు



గౌస్ నగర్‌లో న్యూ ఇయర్ సంబరాలు



కడప కార్పొరేషన్: అల్‌షిఫా ఎడ్యుకేషనల్ అకాడమీలో న్యూ ఇయర్ వేడుకలు



కడప ఎడ్యుకేషన్: నూతన సంవత్సర వేడుకల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు



కడప ఎడ్యుకేషన్: నూతన సంవత్సర సంబరాల్లో పీఎస్‌టీయూ నాయకులు



కడప వైఎస్ఆర్ సర్కిల్: సీపీఐ కార్యాలయంలో ...

దేవుని కడపలో భక్తుల సందడి



స్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు



ఆలయ ప్రాంగణంలో తిరుమల లడ్డూ విక్రయాలు

కడప కల్చరల్: తిరుమలేశుని తొలి గడప దేవునికడపలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని బుధవారం దైవ దర్శనం కోసం వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం సందడిగా కనిపించింది. తెల్లవారుజామున ఐదు గంటల నుంచి భక్తులను దర్శనాలకు అనుమతించినా ఉదయం 10.30 గంటల వరకు దర్శనం కోసం వచ్చిన భక్తుల సంఖ్య చాలా తక్కువగా కనిపించినా కూడా ఆ తర్వాత క్రమంగా పుంజుకున్నది. 10.30 గంటల తర్వాత ఆ ప్రాంగణం రద్దీగా మారింది. మధ్యాహ్నం 2 గంటల వరకు రద్దీగానే కనిపించింది. ఆలయ నిర్వాహకులు భక్తుల రద్దీని నియంత్రించేందుకు బారికేడ్లు ఏర్పాటు చేశారు. దీంతో ఒక దశలో భక్తులు భారీగా వచ్చినా దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది కలగలేదు. అందరికీ తిరుమలేశుని లడ్డూ ప్రసాదం అందుబాటులో ఉంచారు. నూతన సంవత్సర క్యాలెండర్లు, డైరీలు ముందే అయిపోవడంతో వాటి కోసం వచ్చిన భక్తుల్లో నిరాశ వ్యక్తమైంది. ఈ మాసమంతా వాటిని అందుబాటులో ఉంచాలని వారు కోరారు.

- కడప నగరంలోని దాదాపు అన్ని ప్రధాన వైష్ణవాలయాలు ఉదయం 5 గంటల నుంచే భక్తుల సందడితో కళకళలాడాయి. వైష్ణవాలయాలన్నింటిలో ధనుర్మాస పూజలు నిర్వహిస్తుండడంతో వాటిలో ఈ కార్యక్రమాలు కూడా జత కలిసి శోభ పెరిగింది.

రాములోరి భక్తుల అవస్థలు

ఒంటిమిట్ట : ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లుతున్న ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి దేవాలయం ఎదురుగా ఉన్న టీటీడీ అన్నప్రసాద కేంద్రం వద్ద భక్తులు అన్నప్రసాదం కోసం నిరీక్షించారు. బుధవారం నూతన సంవత్సరం సందర్భంగా ఒంటిమిట్ట రామాలయానికి భక్తులు వేల సంఖ్యలో పోటెత్తారు. అయితే ప్రతి ఏటా నూతన సంవత్సర రోజు ఒంటిమిట్ట రామాలయానికి భక్తులు తాకిడి వేల సంఖ్యలోనే ఉంటుంది. ఇది తెలిసినా తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు రద్దీగా ఉన్నచోట కనీసం క్యూలైన్ల ఏర్పాట్లు కూడా చేయకుండా, అన్నదానానికి కనీస వసతులు కల్పించలేదు. వేలమంది వచ్చినా కనీసం 50 మంది కూడా కూర్చొని తినలేని అన్నప్రసాద కేంద్రానికి అధికారులు భక్తులను పంపుతున్నారు. దీనిపై భక్తులు తిరుమల తిరుపతి దేవస్థానం వారు జన సామర్థ్యం లేని అన్న ప్రసాద కేంద్రంలో భోజనాలు పెట్టడం కన్నా, బహిరంగ ప్రదేశంలో చలవ పందిళ్లు వేసి, క్యూ లైన్ ఏర్పాటు చేసి సౌకర్యవంతంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించి ఉంటే సరిపోయేదని, ఇలా భక్తులను అన్నప్రసాదం కోసం నిరీక్షింప చేయడంపై భక్త లు టీటీడీ అధికారులపై పెదవి విరుస్తున్నారు. ఇక ముక్కోటి ఏకాదశికి భక్తుల తాకిడి నూతన సంవత్సరాని కంటే మరీ ఎక్కువగా ఉంటుంది. మరి అప్పుడు టీటీడీ అధికారులు ఎలాంటి ఏర్పాట్లు చేస్తారో వేచి చూడాలి.



భోజనాల కోసం అన్నప్రసాద కేంద్రం వద్ద నిరీక్షిస్తున్న భక్తులు

విద్యారంగ అభివృద్ధికి కృషి చేయండి



యూటీఎఫ్ నాయకులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్రీధర్



ఎస్టీయూ నాయకులతో కలిసి డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

కలెక్టర్ చెరుకూరి శ్రీధర్

కడప ఎడ్యుకేషన్: ప్రభుత్వ విద్యారంగాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ పేర్కొన్నారు. నూతన ఆంగ్ల సంవత్సరాదిని పురస్కరించుకొని బుధవారం కడప కలెక్టర్ బంగ్లాలో యూటీఎఫ్ డైరీ, క్యాలెండర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మిరాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెం మహేష్‌బాబు, యూటీఎఫ్ సహాధ్యక్షురాలు సుజాత రాణి, జిల్లా ట్రెజరర్ నరసింహారావు, జిల్లా కార్యదర్శులు సి.వి.రమణ, ఎజాస్ అహ్మద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కృష్ణా రెడ్డి, ఆడిట్ కమిటీ కన్వీనర్ ప్రభాకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు మేరీ, ప్రసన్న, సుబ్బారావు, కరీముల్లా, శివశంకర్, శివకుమార్ రాజు, వీరనారాయణ, శివ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

ఎస్టీయూ ఏపీ రూపొందించిన 2025 కాన్సెప్ట్ క్యాలెండర్, డైరీలను బుధవారం జిల్లా కలెక్టర్ చెరకూరి శ్రీధర్ తన బంగ్లాలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు ఎస్టీయూ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురేష్ బాబు, కంభం బాలగంగిరెడ్డి, రమణారెడ్డి, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇలియాస్‌బాష, సంగమేశ్వర్ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి రామ్మోహన్, రాష్ట్ర కౌన్సిలర్ చెన్నకేశవ రెడ్డి, కడప మండల అధ్యక్షులు సంజీవ్, నగర శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సాదిక్ ఆలీ, సంజయ్ కుమార్, కడప నగర కన్వీనర్ వాజీద్, జిల్లా నాయకులు వెంకట సుబ్బయ్య, తులసీధర్, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

వెల్లాలలో ప్రత్యేక పూజలు



సంజీవరాయస్వామికి పూజలు చేస్తున్న అర్చకుడు

రాజుపాళెం : నూతన సంవత్సరం సందర్భంగా మండలంలోని పలు ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వెల్లాలోని శ్రీచెన్నకేశవ, సంజీవరాయ, భీమలింగేశ్వరస్వాముల ఆలయాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వాములను దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కడప ఎడ్యుకేషన్: ఏపీటీఎఫ్ అమరావతి నూతన సంవత్సరం క్యాలెండర్ ను బుధవారం జిల్లా విద్యాశాఖ ఏడీ మునీర్ ఖాన్ కడప జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు సీపీ ప్రసాద్ , రాధాకృష్ణ, ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర ,జిల్లా నాయకులు ఈశ్వర చంద్ర , ఆలీఖాన్ , సాయి , ఉమా కాంత్, చంద్రశేఖర్ రెడ్డి, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

- ఎస్టీఎఫ్ నూతన క్యాలెండర్‌ను బుధవారం కడప లోని ఎస్టీఎఫ్ కార్యాలయంలో ఆ సంఘ నాయకులు ఆవిష్కరించారు. ఎస్టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులు ఆవుల శ్రీనివాసులు, గౌరవాధ్యక్షులు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి. చంద్రశేఖర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాజగోపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వెంకట సుబ్బయ్య, లక్ష్మీనారాయణరెడ్డి, నాయకులు శ్రీరాములు, సలాం, శ్రీనివాసులు, శివ , రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఏపీటీఎఫ్ నాయకులతో కలిసి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ కార్యాలయ ఏడీ మునీర్‌ఖాన్



ఎస్టీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

వైభవంగా శ్రీలక్ష్మీవృషభాచలేశ్వర స్వామి కల్యాణోత్సవం

వేంపల్లె: పట్టణంలోని శ్రీలక్ష్మీవృషభాచలేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం భక్త బృందం ఆధ్వర్యంలో వేంపల్లె చెందిన మాజీ సర్పంచ్ రాయవరం రామలింగయ్య కుటుంబ సభ్యులు స్వామి వారికి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం వేంపల్లె గ్రామ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాచినేని వేణుగోపాల్ సహకారంతో 5వేల మంది భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు